## విలేకరులు కావలెను

**పవర్** జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్

90004 88885



# Dr.PRK పవర్

పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప



## రామకృష్ణ హాస్పిటల్స్

పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి, మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు.



నిరుపేదలకు ఉచిత వైద్యం

రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ

సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 313 | సోమవారం 10 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4





# మానవాళికి ఆదివాసీల సంస్కృతి దిశా నిర్దేశం



సీఎం రేవంత్ రెడ్డి

బడ్జెట్‌లో రూ.18,745 కోట్లు

హైదరాబాద్, పవర్ న్యూస్

ఆదివాసీలు యుగాలుగా కాపాడుకుంటూ వస్తున్న జీవనవిధానం, ప్రకృతి ఆధారిత సంస్కృతి ఆధునిక మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకృతితో ముడిపడిన ఆదివాసీల జీవనం ప్రకృతిని దైవంగా, అడవిని తమ కన్నతల్లిగా భావించే ఆచారం గిరిజనుల ప్రత్యేకత అని ముఖ్యమంత్రి కొనియాడారు. తరతరాలుగా తమ విశిష్ట సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్న గిరిజనుల జ్ఞానం, పర్యావరణ స్పృహ సమాజానికి నిరంతరం స్ఫూర్తినిస్తాయని తెలిపారు. గిరిజనుల సుస్థిర జీవనశైలి, పరస్పర సహకార సామాజిక విధానం రాబోయే తరాలకు ఎంతో నేర్పుతాయని, ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడంలో గిరిజనాచారం కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందని సీఎం స్పష్టం చేశారు. వారి సంక్షేమం, సమగ్ర వికాసం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, గిరిజనుల సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని పునరుద్ఘాటించారు.



## హైదరాబాద్‌లో ఘనంగా 'ప్రపంచ గిరిజన దినోత్సవం'

### ప్రకృతి పరిరక్షణలో గిరిజనుల బాట అనుసరణీయం
### ఆదివాసీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.18,745 కోట్లు: మంత్రి లక్ష్మణ్ కుమార్

ప్రపంచ గిరిజన (ఆదివాసీ) దినోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 లో గల కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధితోనే గిరిజనుల సమగ్ర వికాసం: మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గిరిజనులు తమ అడవులను, సంస్కృతిని కాపాడుకుంటూనే అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక నిధుల కేటాయింపు: 202627 ఆర్థిక సంవత్సరానికి గాను 'షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధి' (STSDF) కింద రూ. 18,745.16 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ప్రాథమిక వసతుల కల్పన: ప్రతి గిరిజన తండాలకు, గూడేలకు బీటీ రోడ్లు, సురక్షిత తాగునీరు, విద్యుత్, మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఇందిరా గిరి జల వికాసం: గిరిజన రైతులకు సాగునీరందించేందుకు 'ఇందిరా గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేస్తున్నామని, ప్రత్యామ్నాయ పంటలు, సౌర విద్యుత్ (సోలార్) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. అడవితో గిరిజనుల సంబంధం తల్లి పిల్లల అనుబంధం లాంటిదని, గిరిజనుల జీవనోపాధికి అడవులే ప్రాణాధారమని మంత్రి వ్యాఖ్యానించారు. అడవులను సంరక్షించుకుంటూనే, నైపుణ్యాభివృద్ధి ద్వారా గిరిజన యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో బోనాల జాతర

## పూజలు నిర్వహించిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ప్రముఖులు





హైదరాబాద్, పవర్ న్యూస్

ఆషాఢమాసం బోనాల జాతరలో ఆదివారం ప్రధాన ఘట్టానికి అంకురార్పణ జరిగింది. లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళికి భక్తులు బోనాలు సమర్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. నగరంలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పుదరువులతో దద్దరిల్లాయి. పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి, అక్కన్న మాదన్న ఆలయం, మీరాలం మండి మహంకాళి, బేలా ముత్యాలమ్మ, ఉప్పుగూడ మహంకాళి ఆలయాలతో పాటు అన్ని దేవాలయాల్లో అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. రాత్రి 8 గంటలకు శాంతి కల్యాణం నిర్వహించారు. ఆషాఢ బోనాల ..మిగతా 2లో




### పోలీస్ అమరుల కోసం... ప్రత్యేక పోర్టల్

# 'టీజీ వీర్'

నక్సల్స్ ప్రభావం తగ్గడంతో అభివృద్ధి పై దృష్టి సారించిన ప్రభుత్వం

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం

టి జి వీర్ పోర్టల్ ప్రారంభోత్సవంలో డిజిపి సివి ఆనంద్

వరంగల్, పవర్ న్యూస్

రాష్ట్రంలో పోలీస్ అమరవీరుల కుటుంబాల కోసం టీజీ- వీర్ అనే యాప్ ను వరంగల్ లో ప్రారంభించామని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కాజీపేట ఎన్ఐటీలో ఆదివారం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులతో సమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అప్పటి ప్రభుత్వాలు ఆదుకున్నాయని అన్నారు. ఇంకా మిగిలిన సమస్యలను పరిష్కరించేందుకే ఈ టీజీ-వీర్ యాప్ పనిచేస్తుందన్నారు. ఆయా స్టేషన్ల పరిధిలో అధికారులు, అమరవీరుల కుటుంబాలు వారి సమస్యలను క్యూఆర్ కోడ్ ద్వారా ఈ యాప్ లో పెట్టవచ్చున్నారు. వారి కోసమే దీన్ని వరంగల్ లో ప్రారంభించామని తెలిపారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు సంబంధించి ఎక్స్ గ్రేషియా, ఆర్థిక సహాయం, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించి సమస్యలను పెట్టవచ్చున్నారు. మొదట చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా తక్కువ వచ్చిందని తమ దృష్టికి తెచ్చారన్నారు. ఇంటి స్థలాల సమస్య ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం లేదని డీజీపీ అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్నాయన్నారు. మావోయిజం తగ్గిన తర్వాత అభివృద్ధిపై దృష్టి పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 2010 నుంచే మావోయిస్టు ప్రభావం తగ్గిన పక్కనే ఉన్న ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రలో కొంత ఉండేదన్నారు. అది కూడా ప్రస్తుతం తగ్గి పోయిందన్నారు.




### ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్‌కు

# భారీ డిమాండ్

బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ

కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!

పాక్ వద్ద ఉన్న చైనా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను విజయవంతంగా ఛేదించిన క్షిపణి

వియత్నాం, ఇండోనేషియాతో వందల మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు ఖరారు

2లో..

## నేటితో ముగియనున్న..

# ఎస్ఐఆర్ గడువు

## 74లక్షల ఓట్ల కోత!

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణలో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే(సర్) కార్యక్రమం సోమవారం ముగియనుంది. ఈ ఏడాది జూన్ లో ఓటరు ప్రక్రియ మొదలు కాగా అప్పటినుంచి పలు కారణాలతో ఆ సర్వేను అధికారులు పొడిగిస్తూ వచ్చారు. బీఎల్‌వోలకు అందిన దరఖాస్తుల పరిశీలన అనంతరం హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్య భారీ స్థాయిలో తగ్గనున్నట్టు తెలుస్తోంది. శనివారం సాయంత్రం వరకు నమోదైన లెక్కల ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల్లో 28 నియోజకవర్గాల్లో ఇప్పటికే 1.14 కోట్ల ఓటర్లు ఉన్నారు. వారిలో 40 లక్షల ఓట్లు గల్లంతు కానున్నట్లు అంచనా వేస్తున్నారు.

**17న ముసాయిదా ఓటరు జాబితా**

ఆది, సోమవారాల్లో ప్రభుత్వ సెలవు అయినప్పటికీ బీఎల్‌వోలు, అలాగే ఉన్నతాధికారులు విధులకు హాజరవుతారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ..మిగతా 2లో







2లో..

## నల్సార్ స్నాతకోత్సవానికి

# సీజేఐ వద్దు

నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ సూర్యకాంత్‌ను పిలవొద్దని విద్యార్థుల డిమాండ్

దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి యాజమాన్యానికి లేఖ అందజేశారు

నీట్ నిరసనలపై సీజేఐ చేసిన వ్యాఖ్యలే అభ్యంతరాలకు కారణంగా వెల్లడి

ఇటీవలే ముంబై టిస్‌లోనూ ఇదే తరహా నిరసనలతో స్నాతకోత్సవం వాయిదా

**తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ.. ఆక్టోపస్ బిల్డింగ్ వరకు క్యూలైన్లు** 2

# తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ.. ఆక్టోపస్ బిల్డింగ్ వరకు క్యూలైన్లు

### తిరుమలలో కొనసాగుతున్న భక్తుల భారీ రద్దీ

### ఒక్కరోజే రూ.4.13 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు బయటకు విస్తరించాయి. గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు కిలోమీటర్ల మేర బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని అధికారులు వెల్లడించారు.



# ఏఐ డేటాతో ఒక్కో రైతుకు రూ..50 వేలు ఆదా!

### వాతావరణ హెచ్చరికలతో తెలంగాణ రైతులకు ప్రయోజనం ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడి

హైదరాబాద్, పవర్ న్యూస్

కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వాతావరణ అంచనాలతో తెలంగాణలోని సన్నకారు రైతులు భారీ ప్రయోజనం పొందారని ప్రపంచ బ్యాంకు తెలిపింది. వాతావరణ పరిస్థితులకనుగుణంగా పంటల సాగు నిర్ణయం మార్చుకోవడంతో పెట్టుబడుల్లో కొందరు రైతులు గరిష్ఠంగా రూ.50 వేల పై చిలుకు (560 అమెరికా డాలర్లు) నికరంగా పొదుపు చేశారని ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన 'వరల్డ్ డెవల్‌పమెంట్ రిపోర్ట్ 2026: ది ప్రామిస్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'లో తెలిపింది. మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 2025లో నిర్వహించిన అధ్యయనం ఆధారంగా రాష్ట్ర రైతులకు కలిగిన ప్రయోజనాలను ప్రత్యేకంగా ప్రస్తావించింది. ప్రభుత్వం, వ్యవసాయ విస్తరణ అధికారులు అందించే సమాచారంపై పెద్దగా ఆధారపడని చిన్న, సన్నకారు రైతులకు ఏఐ ఆధారిత వాతావరణ సమాచారం ఉపయోగపడిందని నివేదిక పేర్కొంది. వర్షాలు, వాతావరణ మార్పులు, ఇతర ప్రమాదాలపై ముందస్తు అంచనాలను తెలుసుకుని రైతులు తమ సాగు, పెట్టుబడి నిర్ణయాలను మార్చుకున్నారని తెలిపింది. నిర్దిష్ట వాతావరణ ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని పంటల సాగుపై అన్నదాతలు తమ ఖర్చు మూడో వంతు పెంచితే, చాలా మంది రైతులు అనవసర ఖర్చు తగ్గించుకున్నారని ప్రపంచ బ్యాంకు నివేదించింది. కనుక అభివృద్ధి చెందుతున్న దేశాలు భారీ ఖర్చుతో కూడుకున్న ఏఐ మోడళ్ల కంటే తక్కువ ఖర్చుతో విస్తృతంగా ఉపయోగించే చిన్న, చౌక ఏఐ సాధనాలను అందుబాటులోకి తేవాలని సూచించింది.



# హైదరాబాద్‌లో బోనాల జాతర

మొదటి పేజీ తరువాయి...

ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోల్కొండలో 8వ బోనం పూజ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అంబర్ పేటలో నిర్వహించిన మహంకాళి బోనాలలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క పొన్నం ప్రభాకర్, పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, వి హనుమంతరావు కేటీ రామారావు.

# నేటితో ముగియనున్న.. ఎస్ఐఆర్ గడువు

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు అందించని వారు ఎవరైనా ఉంటే వెంటనే అధికారులకు సమర్పించాలని

మొదటి పేజీ తరువాయి...

ఆయన సూచించారు. మరోవైపు ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**సనత్‌నగర్‌లో దాదాపు సగం ఓట్లు**

క్యూర్ పరిధిలోని చేవెళ్ల, కల్వకుర్తి, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో రద్దయ్యే ఓట్లను మినహాయించాలి. మిగిలిన 25 నియోజకవర్గాల్లో ఇబ్రహీంపట్నంలో 21.43 శాతం, బహదూర్‌పురలో 22.38 శాతం ఓట్లు అత్యల్పంగా రద్దు కానున్నాయని అంచనా. అయితే సనత్‌నగర్ నియోజకవర్గం విషయానికొస్తే అక్కడ మొత్తం 2,54,030 ఓట్లు ఉన్నాయి. వాటిలో 1.16 లక్షల ఓట్లు అంటే 45.68 శాతం ఓట్లు రద్దు కాబోతున్నాయని సమాచారం. రానున్న రెండురోజుల్లో ఓటరు సంఖ్య ఒక శాతం పెరగటం లేదా తగ్గడం మాత్రమే జరుగుతుందని తెలుస్తోంది. ఎందుకంటే బోనాల పండుగ ఉండటం వల్ల ఎక్కువ మొత్తంలో హెచ్చుతగ్గులు ఉండవని అధికారులు అంచనా వేస్తున్నారు.

**రాజధానిలో రద్దయ్యే ఓట్లు(శాతాల్లో)**

హైదరాబాద్‌లో మలక్‌పేట్- 33.92, సనత్‌నగర్- 45.68, ముషీరాబాద్- 39.77, జూబ్లీహిల్స్- 44.21, అంబర్‌పేట్- 36.17, గోషామహల్- 39.38, ఖైరతాబాద్-36.78, సికింద్రాబాద్- 38.47, కార్వాన్- 33.23, చార్మినార్- 32.49, నాంపల్లి- 31.33, బహదూర్‌పుర- 22.38, కంటోన్మెంట్‌లో35.31, యాఖుత్‌పుర- 31.40, చాంద్రాయణగుట్ట- 32.57 శాతం. రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం- 21.43, ఎల్బీనగర్- 42.19, మహేశ్వరం- 40.03, రాజేంద్రనగర్- 38.14, శేరిలింగంపల్లి- 36.60, చేవెళ్ల- 19.31, కల్వకుర్తి- 11.65, షాద్‌నగర్- 14.56 శాతం రద్దు కానున్నాయి.

మేడ్చల్-మల్కాజిగిరి : మేడ్చల్- 29.30, మల్కాజిగిరి- 37.30, కుత్బుల్లాపూర్- 35.99, కూకట్‌పల్లి- 32.81, ఉప్పల్‌లో 40.05 శాతం ఓట్లు రద్దు కానున్నాయి.

అధికంగా రాజధానిపై ప్రభావం

రోజూ వేల మంది నగరానికి వలస వస్తుంటారు. వారు కొన్నాళ్లకు అక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో వాళ్లు నగరంలో కూడా ఓటరు గుర్తింపు తీసుకుంటున్నారు. ప్రస్తుతం అన్ని రాష్ట్రాల్లోనూ ఓటరు సర్వే జరుగుతోంది. ఈ క్రమంలో రెండు ఓట్లు కలిగిన ప్రజలు నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలను అధికారులకు తిరిగివ్వలేదు. ప్రధానంగా సొంతూరిలోనే ఓటు హక్కు కొనసాగేలా చూస్తున్నారు.

దాంతో శివారు నియోజకవర్గాలు, ప్రధాన నగరంలో లక్షల మంది ఫారాలను పక్కన పెట్టేశారు. కొన్ని ఘటనల్లో అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని తెలుస్తోంది.

### ఇజ్రాయెల్‌లో మిలిటరీ

# సెలవులు రద్దు

మొదటి పేజీ తరువాయి...

వ్యక్తమవుతోంది. ఇరాన్‌పై మొదటిసారి దాడులు చేపట్టడానికి కొన్ని గంటల ముందు కూడా ఆ దేశం సైనికులకు ఇటువంటి ప్రకటనే చేసింది. దీంతో ఇప్పుడు కూడా పెద్ద స్థాయిలో దాడులు చేపట్టడానికి ఆ దేశ సైన్యం సిద్ధమయ్యే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. యుద్ధం కారణంగా గగనతల రక్షణ వ్యవస్థల కొరత ఏర్పడుతుండడంతో.. దాడులను ఆపివేయాలని అమెరికా భావిస్తోంది. అయితే నెతన్యాహు మాత్రం యుద్ధం కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. అమెరికా సాయం లేకుండా సొంతంగా టెహ్రాన్‌పై విరుచుకుపడడానికి సైన్యం సన్నాహాలు కూడా ప్రారంభించినట్లు తెలిపాయి. ఇరాన్‌లోని కీలక నేతలు, ఐఆర్‌జీసీ అధికారులే లక్ష్యంగా దాడులు చేయడానికి ఇప్పటికే నెతన్యాహు సైనికాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

**ట్రంప్ శాంతి ప్రణాళికలను వ్యతిరేకించిన నెతన్యాహు..**

ఇరాన్‌తో యుద్ధం ముగింపు, గాజాలో దాడుల నిలుపుదల కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 15 పాయింట్ల ప్రణాళికను నెతన్యాహు వ్యతిరేకించారు. గాజా విషయంలో అగ్రరాజ్య ప్రతిపాదనలను అంగీకరించబోమని.. హమాస్ పూర్తిగా ఆయుధాలు విడిచిపెట్టేంతవరకు వెనక్కి తగ్గబోమని ప్రకటించారు

**దాడులు చేస్తే.. ప్రతీకారం తీర్చుకుంటాం: ఇరాన్**

ఇజ్రాయెల్ మరోసారి తమపై దాడి చేస్తే.. తీవ్ర స్థాయిలో విరుచుకుపడతామని ఇరాన్ శనివారం హెచ్చరించింది. టెల్ అవీవ్‌లోని చమురు రిఫైనరీలు, కీలక కార్యాలయాలను లక్ష్యం చేసుకుంటామని పేర్కొంది. వ్యూహాత్మక హర్మూజ్ ప్రాంతం నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని అమెరికాకు సూచించింది. ఇరాన్‌పై యుద్ధాన్ని శాశ్వతంగా ముగించాలని.. దాడుల కారణంగా జరిగిన నష్టానికి పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది.

# ముఖ్య అతిథిగా సుప్రీం సీజే వద్దు

### విద్యార్థులపై దాడి వీడియోలు చూసే తీరిక ఆయనకు లేదు

హైదరాబాద్, పవర్ న్యూస్




త్వరలో జరగనున్న నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను పిలవొద్దంటూ 450 మంది విద్యార్థులు ఆ వర్సిటీ ఉపకులపతికి, రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. స్నాతకోత్సవ తేదీ ఇంకా ఖరారు కాలేదని.. ముఖ్య అతిథి ఎంపిక ఇంకా చర్చల దశలోనే ఉందనే విషయం తమకు తెలుసని.. అందుకే అధికారిక నిర్ణయం తీసుకునే ముందే తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఆ లేఖ రాస్తున్నట్టు అందులో పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసన సందర్భంగా పోలీసుల దౌర్జన్యంపై దాఖలైన పిటిషన్ విచారణలో.. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యవహరించిన తీరుపై తమకు అభ్యంతరాలున్నాయని విద్యార్థులు లేఖలో పేర్కొన్నారు. జూలై 20న పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆరోపణలు వచ్చాయని, పలువురు నిరసనకారులు గాయపడినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారని.. కానీ, జూలై 23న జరిగిన విచారణ సందర్భంగా.. విద్యార్థులపై పోలీసుల దాడులకు సంబంధించి వీడియోలు చూసేందుకూ ఆయన నిరాకరించారని, అందుకు తనకు సమయం లేదని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు.

# నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు

హైదరాబాద్, ఆగస్టు 9

హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం. ఆ రోజు విచారణ సందర్భంగా, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోలపై సుమోటో విచారణ చేపట్టడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో సీజేఐ, "వీడియోలు చూసే ఆసక్తి మాకు లేదు," "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయకండి" వంటి వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తమ లేఖలో పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలు అసంబద్ధంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని, అందుకే ఆయనను స్నాతకోత్సవానికి పిలవరాదని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్‌కు మద్దతుగా విద్యార్థులు ఇప్పటికే ఒక పూట భోజనం చేయకుండా నిరసన తెలిపారు. తమ అభ్యర్థనను యాజమాన్యం పట్టించుకోకపోతే, వారం రోజుల నోటీసు ఇచ్చి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అయితే, నల్సార్ యాజమాన్యం స్నాతకోత్సవం తేదీని గానీ, ముఖ్య అతిథిని గానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. కానీ, ప్రతి ఏటా సీజేఐని స్నాతకోత్సవానికి ఆహ్వానించడం నల్సార్‌లో ఒక సంప్రదాయంగా వస్తోంది.

కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థుల నిరసనను ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఈ నెల మొదట్లో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్)లో జరగాల్సిన 86వ స్నాతకోత్సవానికి కూడా ఆయనే ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే, ఎస్ఎఫ్ఐ అనుబంధ విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆ కార్యక్రమాన్ని చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఇప్పుడు టిస్ తర్వాత నల్సార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కావడం గమనార్హం. విద్యార్థుల లేఖతో నల్సార్ యాజమాన్యం ఇప్పుడు ఇరకాటంలో పడింది.

# పెద్ది కుటుంబానికి కేసీఆర్ పరామర్శ

వరంగల్, పవర్ న్యూస్



బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదిన కార్యక్రమం సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని ఆయన స్వగృహానికి కేసీఆర్ వెళ్లారు. పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చారు. ఆ కుటుంబం కష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని.. ఎలాంటి అవసరం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ సహకరిస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. పిల్లల భవిష్యత్తు, చదువులు, కుటుంబ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈ మేరకు కేసీఆర్ కుటుంబ సభ్యులకు రూ.2.25 కోట్ల చెక్కును అందజేశారు. ఇందులో పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిలలకు చెరో రూ.కోటి చొప్పున ఇవనునారు.

# ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్‌కు భారీ డిమాండ్

మొదటి పేజీ తరువాయి...

భారత అమ్ములపొదిలోని బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా గిరాకీ అమాంతం పెరిగింది. ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఈ క్షిపణి చూపిన అద్భుతమైన పనితీరు, దాని కచ్చితత్వం, విధ్వంసక శక్తి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆపరేషన్ తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు పలు దేశాలు తీవ్ర ఆసక్తి చూపుతుండగా, ఇప్పటికే కొన్ని దేశాలతో భారీ ఒప్పందాలు కూడా ఖరారయ్యాయి. 'ది వీక్' పత్రిక ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, ఈ క్షిపణి కొనుగోలుకు చర్చలు వేగవంతమయ్యాయి.

2022 జనవరిలో ఫిలిప్పీన్స్‌తో 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్న భారత్, ఆపరేషన్ సిందూర్ తర్వాత మరిన్ని విజయాలు సాధించింది. వియత్నాం సుమారు 629 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని ఖరారు చేయగా, ఇండోనేషియా కూడా 200 నుంచి 300 మిలియన్ డాలర్ల మధ్య విలువైన ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. యూరప్, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికాకు చెందిన డజనుకు పైగా దేశాలు కూడా బ్రహ్మోస్ కొనుగోలుపై ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయి.

**ఆపరేషన్ సిందూర్‌తో పెరిగిన ప్రతిష్ఠ**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), పాకిస్థాన్‌లోని కీలక ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా, భారత వాయుసేన విమానాలు అంతర్జాతీయ సరిహద్దు దాటకుండానే సుమారు 15 బ్రహ్మోస్ క్షిపణులను పాక్ సైనిక స్థావరాలపై ప్రయోగించాయి. ఈ దాడుల కచ్చితత్వం, తీవ్రత పాకిస్థాన్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా, పాకిస్థాన్ మోహరించిన చైనా నిర్మిత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను బ్రహ్మోస్ విజయవంతంగా ఛేదించడం ఒక కీలక పరిణామం. ఈ క్షిపణి దాడుల ధాటికి తట్టుకోలేకే పాకిస్థాన్ వెంటనే కాల్పుల విరమణకు పిలుపునిచ్చిందని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామమే బ్రహ్మోస్‌పై ప్రపంచ దేశాలకు నమ్మకాన్ని పెంచింది.




**పెరిగిన ఉత్పత్తి.. భవిష్యత్ ప్రణాళికలు**

పెరుగుతున్న దేశీయ, అంతర్జాతీయ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని భారత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది. హైదరాబాద్, నాగ్‌పూర్, పిలానీలతో పాటు ఇటీవల లక్నోలో కొత్తగా ప్రారంభించిన ప్లాంట్‌లో కూడా ఉత్పత్తి మొదలైంది. ప్రస్తుతం ఈ నాలుగు కేంద్రాల్లో నెలకు కనీసం నాలుగు క్షిపణులను తయారు చేసే సామర్థ్యం ఉండగా, దీనిని మరింత విస్తరించే ప్రయత్నా జరుగుతున్నాయి. భారత నావికాదళంలోని ప్రతి ప్రధ యుద్ధనౌక, వాయుసేనలోని ప్రతి ఫైటర్ జెట్‌ను బ్రహ్మోస్ సన్నద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**బ్రహ్మోస్ ప్రస్థానం**

బ్రహ్మోస్ ప్రాజెక్టుకు 1997లో అంకురార్పణ జరిగిం అప్పటి డీఆర్‌డీఓ చీఫ్ ఏపీజే అబ్దుల్ కలాం నేతృత్వంలో ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ భూమికి సమీపంగా ప్రయాణించే క్రూయిజ్ క్షిపణి లోటు గుర్తించారు. ఈ క్రమంలోనే రష్యాతో కలిసి బ్రహ్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. డీఆర్‌డీఓ, రష్యాకు చెంది ఎన్‌పీఓ మషినోస్ట్రోయేనియా (ఫ్ మీఛంవ్హఆఅశీర్‌తీశీఎవఅఇఖు) సంయుక్త భాగస్వామ్యం 'బ్రహ్మోస్ ఏరోస్పేస్' ఏర్పడింది. తొలినాళ్లలో 'పీజే-10' కోడ్‌నేమ్‌తో అత్యంత రహస్యంగా ఈ ప్రాజెక్టును అభివ చేశారు.

మరోవైపు, బ్రహ్మోస్‌లో కొత్త వేరియంట్ల అభివృద్ధి కూడా శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. నీటి అడుగ ప్రయోగించే సామర్థ్యమున్న వెర్షన్, తేలికైన వి వేరియంట్‌ను రూపొందించే పనులు కొనసాగుతున్నాం భవిష్యత్తులో పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో బ్రహ్మోస్ తయారు చేసి, తేజస్, ఎల్‌సీఏ ఎంకే 2 వంటి దేశీయ యు విమానాలకు అనుసంధానించడమే లక్ష్యంగా పెట్టుకున్నా ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భా చేస్తున్న ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

0

# చదువుతో ఎదగాలి..



## ఐక్యతతో బలపడాలి: వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**హైదరాబాద్ / పవర్ దినపత్రిక:**
బైండ్ల సమాజం విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మరింత ముందుకు సాగాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువత విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన తెలంగాణ బైండ్ల ఉద్యోగుల సంఘం విజన్ మీట్--2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ఈ మేరకు మాట్లాడారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన తాను పార్లమెంట్ వరకు చేరడానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులే కారణమని డా. కడియం కావ్య తెలిపారు. కులవృత్తి ద్వారా ఆదాయం వస్తోందనే కారణంతో పిల్లల చదువును మధ్యలోనే నిలిపివేయవద్దని, ఉన్నత విద్య, వృత్తి విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని కోరారు. ఆడపిల్లల చదువుకు తల్లిదండ్రులు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తూ, పిల్లలను ఉన్నతంగా చదివించి జీవితంలో స్థిరపడేలా సహకరించాలన్నారు.

**బైండ్ల భవన్‌కు రూ.2 కోట్ల నిధులు:**
బైండ్ల భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తాను, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి కోరినట్లు ఎంపీ తెలిపారు. తొలి విడతగా సుమారు రూ.2 కోట్ల నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామని, త్వరలోనే దీనిపై ప్రభుత్వం నుంచి జీవో వచ్చే అవకాశం ఉందని చెప్పారు.బీఈఏటీని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బైండ్ల ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, యువతను సంఘంలో భాగస్వాములను చేయాలని డా. కడియం కావ్య కోరారు. గ్రూపులు, విభేదాలకు తావులేకుండా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని సూచిస్తూ, సోషల్ మీడియా ద్వారా సంఘం కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేసి సభ్యత్వాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 'పే బ్యాక్ టు సొసైటీ' స్ఫూర్తిని అలవర్చుకుని సమాజానికి తిరిగి సేవ చేయాలని అన్నారు. నిజాయితీ, తెలివితేటలు, ప్రజాబలమే తమ పెట్టుబడులని పేర్కొన్న ఆమె, రాజకీయ హోదాలు ఉన్నా లేకపోయినా సమాజానికి తన సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఈఏటీ అధ్యక్షుడు చినపాక స్వామి, కోశాధికారి డా. జీలకర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శి జీలకర్ర రామ్మూర్తి, ముఖ్య సలహాదారు కడెం ధనుంజయ, సలహాదారులు డా. జీలకర్ర సోమశేఖర్, చినపాక శ్రీనివాస ప్రసాద్, ఏ. ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బూత్ – శక్తి కేంద్రం సమీక్ష సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ




**వరంగల్, ఆగస్టు 09(పవర్ దినపత్రిక):**
రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వరంగల్ – గిర్మాజీపేట మండల కేంద్రములో మండల అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన వచ్చే వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల సమాయత్వం కోసం 24, 25, 26, 28 డివిజన్ లోని బూత్ ల నాయకులకు, మరియు శక్తి కేంద్రంల నాయకుల సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిర్మాజీపేట మండల ప్రభారి – రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరయ్యారు.వన్నాల వెంకట రమణ బూత్ , శక్తి కేంద్ర ల కార్యకర్తలకు తగు సూచనలు చేస్తూ,రేపటి లోగా బూత్ లు, శక్తి కేంద్రాలను పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండే విధంగా ఉండాలని, అలానే బూత్ స్థాయిల పార్టీని బలోపేతం చెయ్యాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, గిర్మాజిపేట మండల ఇంచార్జి రామ్ భూపాల్ గౌడ్ మరియు గిర్మాజిపేట మండల నాయకులు పాల్గొన్నారు.

## చిత్రపటానికి పూలమాల వేసిన బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి



**వరంగల్, ఆగస్టు 09( పవర్ దినపత్రిక ):**
బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ తండ్రి కీ॥శే॥ బన్న స్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం వారి నివాసానికి వెళ్ళి వారి చిత్రపటానికి బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ పూలమాల వేసి,నివాళి అర్పించారు.వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా గారు, జలగం రంజిత్ గారు, సీనియర్ నాయకులు రామ్ భూపాల్ గౌడ్,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు రాజు, గిర్మాజిపేట మండల అధ్యక్షుడు నాగరాజు,జిల్లా నాయకులు యాకయ్య,సంఘ్ పరివార్ కు చెందిన కుమార్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు దళిత క్రైస్తవ శాంతి యుత నిరసన ర్యాలిని విజయవంతం చేయాలి

### దళిత క్రైస్తవ శాంతి యుత నిరసన ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ
### ఈర్ల కుమార్ మాదిగ
### దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు

**వరంగల్, ఆగస్టు 09( పవర్ దినపత్రిక):**
వరంగల్ జిల్లా కేంద్రంలోని కాశీబుగ్గ జంక్షన్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డి సి ఐ వి ఆధ్వర్యంలో దళిత క్రైస్తవ శాంతి యుత నిరసన ర్యాలీ పోస్టర్ను ఆదివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఈర్ల కుమార్ మాదిగ దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ హన్మకొండ జిల్లా కేంద్రం లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఆగస్టు 10న దళిత క్రైస్తవ శాంతి యుత నిరసన ర్యాలీ నిర్వహించ బోతున్నాం దళిత సమాజం ,దళిత క్రైస్తవ సమాజం స్వచ్ఛంధంగా తరలి రావాలి దళిత క్రైస్తవ పోరాటం కేవలం మన కోసం కాదు మన తర్వాత తరాల కోసం మన పిల్లలు ఈ దేశంలో తలెత్తుకొని గర్వంగా చెప్పే రోజు కోసం అందుకే మనం ఒకటే గళం వినిపించాలి మతం మారినా మానవ హక్కులు మారవు, కులం ఎందుకు మారాలి వివక్ష ఆగాలి సమానత్వం రావాలి మన పోరాటం శాంతియుతం, రాజ్యాంగ బద్ధంగా, న్యాయబద్ధంగా ఉంటూ మన హక్కులను సాధించుకుంటాం మన పోరాటం ఆగదు – విజయమే మన గమ్యం10ఆగస్టు న దళిత క్రైస్తవ శాంతి యుత నిరసన ర్యాలీ కి బహుజన వర్గాలు, అన్ని విద్యార్థి సంఘాలు, అంబేద్కర్ సంఘాలు,కులసంఘాలు, వామ పక్షాలు, బీసీ సంఘాలు, అన్నీ రాజకీయ పార్టీలు నాయకులు హాజరై 77 ఏండ్లు హక్కులు కోల్పోయిన దళితులు సాధించడానికి ఈ పోరాటానికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సందేలా లాజర్, జన్ను శ్యామ్, వరంగల్ తూర్పు పాస్టర్ అధ్యక్షులు నర్మెట్ట ప్రేమ్, సెంటినరీ ట్రినిటీ బాప్టిస్ట్ చర్చ్ ప్రెసిడెంట్ పి విజయ్, కార్యదర్శి జన్ను విల్సన్, ట్రెజరర్ జన్ను శ్రీనివాస్, జన్ను కర్ణకర్, జె ఆనంద్, కె రవి, జన్ను సాల్మన్ ,కాంగ్రెస్ పార్టీ 13వ డివిజన్ అధ్యక్షుడు బోట్ల ప్రసాద్, కె యు జెఏసి డాక్టర్ గణిపాక క్రాంతి, 25వ డివిజన్ జన్ను ప్రమోద్ , సిలువేరు నగేష్, ఎస్సి సెల్ విభాగం దాసరపు సారన్న,దళిత క్రైస్తవ ఉద్యమ నేతలు ఎర్రల్ల బాబు, నాగారపు స్వామి, వరంగల్ తూర్పు కన్వీనర్ ఎం కె బాబు,వరంగల్ మండల కన్వీనర్ జన్ను యోసేపు రాజ్, మండల యూత్ కన్వీనర్ జన్ను ప్రశాంత్, జన్ను కర్ణాకర్,అరెంపుల రవి, జన్ను శ్రీనివాస్, జన్ను అనిల్ పాల్గొన్నారు.



పవర్
సోమవారం 10 ఆగస్టు 2026

# పరకాల కాంగ్రెస్‌లో సవ్యంగానే ఉందా..? కీలక క్యాడర్ ఎందుకు సైలెంట్ మరి?



**ఆత్మకూరు / పవర్ దినపత్రిక:**
పరకాల కాంగ్రెస్‌లో అంతా సవ్యంగానే ఉందా..? నేతలంతా ఒక్కతాటిపై ఉన్నారా..? క్యాడర్‌ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమన్వయం చేసుకుంటున్నారా..? అంటే పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది. ఈ నెల 16న పరకాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యే స్వయంగా పార్టీ శ్రేణులతో సమీక్ష నిర్వహించాల్సిన పరిస్థితి రావడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, కమిట్‌మెంట్‌తో కూడిన ఆర్గనైజేషన్‌తో సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునివ్వడం వెనుక పార్టీ అంతర్గత సమన్వయ లోపాలే కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నాయకులు, క్యాడర్‌ను కలుపుకుని వెళ్లడంలో ఎమ్మెల్యే విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### సీఎం సభ వేళ.. సమన్వయంపై దృష్టి

ముఖ్యమంత్రి సభకు భారీగా జనసమీకరణ చేయాల్సిన నేపథ్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో మండల కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బీఎల్‌ఏలు, సర్పంచులు, గ్రామ పార్టీ కొత్త, పాత అధ్యక్షులు, కాంటెస్టెంట్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, సీనియర్ నాయకులతో సమీక్ష జరిపారు. సభ ఏర్పాట్లు, ప్రజల తరలింపు, ప్రచారం, బాధ్యతల కేటాయింపుపై దిశానిర్దేశం చేశారు. అయితే ఇంత విస్తృత స్థాయిలో నాయకులను ఒకచోట చేర్చి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించాల్సి రావడం పార్టీ కేడర్‌లో సమన్వయం ఏ స్థాయిలో ఉందన్న ప్రశ్నలకు తావిస్తోంది.

### కలుపుకొని వెళ్లడంలో లోపమేనా?

ఎన్నికల సమయంలో ఒక్కటిగా పనిచేసిన పార్టీ శ్రేణుల్లో ప్రస్తుతం విభేదాలు పెరుగుతున్నాయన్న చర్చ ఉంది. గ్రామస్థాయి నాయకులు, సీనియర్ నేతలు, కొత్తగా బాధ్యతలు చేపట్టినవారి మధ్య సమన్వయం కొరవడిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో నేతల మధ్య దూరం పెరగడం క్యాడర్‌పై ప్రభావం చూపుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఎమ్మెల్యే అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. కొంతమంది నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదన్న అసంతృప్తి ఉందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. దీంతో నాయకత్వంపై క్యాడర్‌లో అసంతృప్తి పెరుగుతుందన్న వాదన వినిపిస్తోంది.

### ‘సైనికుల్లా పనిచేయాలి’.. ఎందుకీ పిలుపు?

సీఎం సభను విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి ప్రజలను పెద్దఎత్తున సభకు తరలించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కమిట్‌మెంట్‌తో కూడిన బలమైన ఆర్గనైజేషన్‌తో ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేస్తే సభ చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తుందని పేర్కొన్నారు. అయితే క్యాడర్ సహజంగానే సమన్వయంతో పనిచేసే పరిస్థితి ఉంటే ఇలాంటి ప్రత్యేక పిలుపు అవసరం ఉండేదా అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. సభ ఒక్కరోజు కార్యక్రమం కాదు.. నియోజకవర్గంలో పార్టీ బలం, నాయకత్వ సమన్వయానికి కూడా ఇది పరీక్షగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరకాల పట్టణంలో జరగనున్న సీఎం సభను పార్టీ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. గ్రామాల నుంచి జనసమీకరణ, రవాణా, ప్రచారం తదితర బాధ్యతలను నాయకులకు అప్పగించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూడా ఎమ్మెల్యే సూచించారు. అయితే సభకు ఎంతమంది జనాన్ని తరలించారన్నదానికంటే.. ఎంతమంది నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారు అన్నదే ఇప్పుడు కీలకంగా మారింది. పార్టీ అంతర్గత విభేదాలను చక్కదిద్ది క్యాడర్‌ను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఎమ్మెల్యే ఎంతవరకు సఫలమవుతారన్నది సభ ఏర్పాట్లతో పాటు భవిష్యత్ రాజకీయాల్లోనూ ప్రభావం చూపనుంది. సీఎం సభను సక్సెస్ చేయడం ఒక ఎత్తయితే.. ఆ పేరుతో బయటపడుతున్న అంతర్గత అసంతృప్తిని చక్కదిద్దడం ఎమ్మెల్యేకు అసలు సవాల్‌గా మారిందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది.



# లాల్ దర్వాజా బోనాల్లో విజయ్ దేవరకొండ సందడి.. అమ్మవారిని దర్శించుకున్న స్టార్ హీరో!

**లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న రౌడీ హీరో**
**సోదరుడు ఆనంద్, దర్శకుడు సందీప్ వంగాతో కలిసి ప్రత్యేక పూజలు**
**బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లింపు**
**విజయ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు**

**హైదరాబాద్, పవర్ న్యూస్**
హైదరాబాద్‌లో బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. నగరంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ పాతబస్తీలోని ప్రసిద్ధ లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు సోదరుడు, నటుడు ఆనంద్ దేవరకొండ, ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఈ ముగ్గురూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని ఆశీస్సులు అందుకున్నారు. విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా కలిసి ఆలయానికి రావడంతో అక్కడి వాతావరణం మరింత సందడిగా మారింది. తమ అభిమాన హీరో వచ్చాడని తెలుసుకున్న ఫ్యాన్స్, స్థానిక యువత ఆయన్ను చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.దర్శనం అనంతరం బయటకు వస్తున్న విజయ్ దేవరకొండను ఫోటోలు తీసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఆలయ పరిసరాల్లో కాసేపు కోలాహలం నెలకొంది. ప్రతి ఏటా జరిగే బోనాల ఉత్సవాల్లో సామాన్య భక్తులతో పాటు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

# హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?.. ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!

**హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య**
**సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా**
**సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు**
**సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం**
**ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా**




**హైదరాబాద్, పవర్ న్యూస్**
రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

### సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.

### ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.
మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.





# కియారా అద్వానీ ఫ్యాషన్ ఫీస్ట్..

## ఐవరీ లుక్‌లో అదరగొట్టేసింది!

గ్లామర్ కి సరికొత్త నిర్వచనం చూపిస్తూ.. ఎప్పటికప్పుడు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందంతో అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న ఈమె లేటెస్ట్ గ్లామర్ బ్యూటీగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో భాగంగానే ఇటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఆడియన్స్ ను అలరించే ప్రయత్నం చేస్తోంది కియారా అద్వానీ. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. స్టన్నింగ్ లుక్ లో క్రేజీ ఫోజులతో కుర్రకారు గుండెల్లో గుణపాలు దించేసింది. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఈ అవుట్ ఫిట్ అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా ఫ్యాషన్ ప్రియులకు సరికొత్త అనుభూతిని కలిగించింది. కియారా ధరించిన డ్రెస్ విషయానికి వస్తే.. మాస్కోకి చెందిన సే నో మోర్ లేబోల్ నుండి చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఐవరీ కోఆర్డ్ ఎన్సెంబుల్ డ్రెస్ తో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. పెప్లమ్ ఫ్రిల్స్ తో నడుమ భాగంలో డిజైన్ చేసిన ఈ టాప్ భుజాల నుండీ కార్సెట్ జారుతున్నట్టు డిజైన్ చేసిన ఈ టాప్ చాలా ట్రెండీగా నిలిచింది. ఇక దీనికి కాంబినేషన్లో బాటమ్ గా అదే ఐవరీ కలర్ తో మ్యాక్సీ స్కర్ట్ డిజైన్ చేశారు. పైగా ఒక సైడ్ కి డీప్ కట్ తో డిజైన్ చేసిన ఈ స్కర్ట్ సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్ గా నిలిచింది. మొత్తానికైతే ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఈమె లుక్ మరింత అందంగా మారింది.




# డిసి మూవీలో వామికగబ్బీ అదుర్స్

ఒకప్పుడు హీరోయిన్స్ అంటే కేవలం గ్లామర్ పాత్రలకు లేదా హీరోని ప్రేమించడానికి, పెళ్లి చేసుకోవడానికి ఇలాంటి పాత్రలకే పరిమితం చేసే వాళ్ళు. కానీ కాలం మారుతోంది. హీరోయిన్స్ లో కూడా కొత్త మార్పులు వస్తున్నాయి. కేవలం గ్లామర్ పాత్రలకే కాకుండా యాక్షన్ తో పాటు మాస్ పర్ఫామెన్స్, డీ గ్లామరస్ పాత్రలు పోషించడానికి కూడా వెనుకాడడం లేదు. ముఖ్యంగా ఎంతోమంది సీనియర్ స్టార్ హీరోయిన్లను.. మొదలుకొని నేటి తరం యంగ్ భామల వరకు విలనిజం పండించడానికి కూడా సిద్ధమవుతున్నారు.

**హీరోలనే డామినేట్ చేస్తున్న హీరోయిన్స్..**

ఇంకా చెప్పాలి అంటే సినిమాలలో హీరోలనే డామినేట్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారనే చెప్పాలి. అలాంటి వారిలో ముఖ్యంగా ఈ మధ్యకాలంలో మొన్నటికి మొన్న రుక్మిణీ వసంత్. ఇందులో రుక్మిణి వసంత్ హీరోయిన్గా నటించింది. మొదటి నుండి తన రాజసంతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. చివరిగా క్లైమాక్స్లో విలన్ గా కనిపించి అబ్బురపరిచింది. పైగా కొన్ని సీన్స్ లో హీరోని డామినేట్ చేస్తూ నటించింది అనే ప్రశంసలు కూడా అందుకుంది.

**లోకేష్ నే మించిపోయిన వామిక గబ్బి..**

అయితే ఇప్పుడు మరో హీరోయిన్ పేరు అధికారికంగా వినిపిస్తోంది. ఆమె ఎవరో కాదు ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ వామికా గబ్బి. విలక్షణ దర్శకుడిగా తన మార్క్ టేకింగ్ తో అందరి దృష్టిని ఆకట్టుకున్న ప్రముఖ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ హీరోగా మారి ఇటీవల నటించిన తొలి చిత్రం డీసీ. 7వ తేదీన థియేటర్లలో విడుదలైంది. ఇందులో చంద్ర అనే పాత్రలో నటించింది బాలీవుడ్ బ్యూటీ వామిక గబ్బి. అయితే తాజాగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాగా సినిమాలో ఈమె నటనను చూసి ప్రేక్షకులు ఈమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

**వామికా స్క్రీన్ ప్రెజెన్స్ పై ప్రశంసలు..**

ఈమె క్యారెక్టర్, నటన సినిమాకే హైలెట్ అని , కొన్ని చోట్ల లోకేష్ ను డామినేట్ చేసి నటించింది అంటూ తెగ పొగిడేస్తున్నారు. అంతేకాదు స్క్రీన్ ప్రెజెన్స్, పర్ఫామెన్స్ తో అదరగొట్టేసారని వామికాపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఏది ఏమైనా ఇప్పుడు హీరోయిన్లు కూడా తామేమీ తక్కువ కాదంటూ ఏకంగా హీరోలనే డామినేట్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.



# మహేష్ బర్త్ డే స్పెషల్..

## వారణాసి' నుంచి అదిరిపోయే స్టిల్స్!

సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే. ఈ సందర్భంగా రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం వారణాసి నుంచి మహేష్ బాబు స్టిల్స్ విడుదల అయ్యాయి. పాన్ వరల్డ్ లెవెల్‌లో చిత్రీకరణ జరుపుకొంటోంది మూవీపై హై ఎక్స్ పెక్టేషన్స్ తగ్గట్టుగానే మాస్ అండ్ రగ్డ్ లుక్స్ లో కనిపించాడు మహేష్ బాబు. గత ఏడాది నవంబర్ లో రిలీజ్ అయిన టైటిల్ గ్లింప్లెస్ ఈ సినిమాపై అంచనాలను ఆకాశానికి పెంచేశాయి. రుద్రగా గతంలో ఎప్పుడూ చేయని రోల్ లో మెరుపులు మెరిపించబోతోన్నాడు మహేష్ బాబు. ప్రియాంక చోప్రా, మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ది ఇందులో కీ రోల్. ఎంఎం కీరవాణి సంగీతం, వీ విజయేంద్ర ప్రసాద్ కథ అందిస్తోన్నారు. 2027 ఏప్రిల్ 7వ తేదీన విడుదల కాబోతోంది. ఈ విషయాన్ని వారణాసి యూనిట్ ఇదివరకే అధికారికంగా వెల్లడించింది. వచ్చే ఏడాది జనవరి/ఫిబ్రవరి నాటికి షూటింగ్ పూర్తి కావొచ్చు. విజువల్ వండర్ గా తెరకెక్కుతోంది ప్రిస్టేజియస్ ప్రాజెక్ట్. సినిమా మొత్తానికీ హైలైట్.. రామాయణం ఎపిసోడ్. అత్యంత సవాల్‌తో కూడుకున్నది కూడా. దీన్ని అదే లెవెల్ లో తీసుకెళ్తోన్నారు మహేష్ బాబు, ఎస్ ఎస్ రాజమౌళి. ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ చిత్రం ప్రచార కార్యక్రమాలకు మెక్సికోలో శ్రీకారం చుట్టారు. మహేష్ బర్త్ డే సందర్భంగా ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం నుంచి వీడియో గ్లింప్స్ ఆశించారు గానీ అది సాధ్యపడలేదు. దీనికి బదులుగా మేకర్స్ ఊహించని విధంగా ఈ రెండు స్టిల్స్ విడుదల చేసి సర్ ప్రైజ్ చేశారు. ఆఫ్రికాలోని ప్రఖ్యాత కిలిమంజారో పర్వతాలు, మాసాయి మారా అడవుల నేపథ్యంలో ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా విడుదలైన స్టిల్స్ అక్కడ చిత్రీకరించినవే.

# టాక్సిక్ కోసం నయన్ స్పెషల్ ఎంట్రీ..

## యష్ ఒక్క కాల్‌తో బెంగళూరుకు!



**సినిమా డెస్క్, ఆంధ్రప్రభ :** యష్ అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న 'టాక్సిక్' ట్రైలర్ బెంగళూరులో విడుదలైంది. ఇప్పటి వరకు 'టాక్సిక్'కు బోల్డ్ కంటెంట్ ఎక్కువ ఉందనే అభిప్రాయం ప్రేక్షకుల్లో ఉంది. ఇప్పటికే రిలీజ్ అయిన గ్లింప్స్ కూడా ఇవే సంకేతాలు ఇచ్చాయి. అయితే తాజాగా విడుదలైన ట్రైలర్ ఆ ఇమేజ్‌ను మార్చేలా ఉందని అభిమానులు భావిస్తున్నారు. ట్రైలర్‌లోని యాక్షన్ సీక్వెన్స్, మాఫియా ప్రపంచాన్ని చూపించిన విధానం బోల్డ్ కంటెంట్ మీద చర్చకు తెరతీసినట్లే కనిపిస్తోంది. ఇదిలా ఉంటే.. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి నయనతార హాజరు కావడం మాత్రం ప్రత్యేక ఆకర్షణగా మారింది. సాధారణంగా సినిమా ప్రమోషన్స్ కి దూరంగా ఉండే నయనతార, ఈసారి తన రూల్స్ బ్రేక్ చేసి బెంగళూరులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు రావడం అందరి దృష్టిని ఆకర్షించింది. అసలు ఆమె ఎందుకు వచ్చింది? యష్‌కు ఆమెకు ఉన్న అనుబంధం ఏంటి? అనే విషయాలకు కూడా క్లారిటీ ఇచ్చింది నయన్. ప్రమోషన్స్ కి నయనతార దూరంగా ఉంటారనే విషయం తెలిసిందే. అయితే 'టాక్సిక్' విషయంలో మాత్రం ఆమె తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో యాంకర్ ఇదే విషయాన్ని నయనతారను ప్రశ్నించగా, ఆమె ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. ప్రచార కార్యక్రమాలు తనకు ఇష్టం లేక కాదని, వాటికి తాను అంతగా అలవాటు పడలేకపోవడం వల్లే సాధారణంగా దూరంగా ఉంటానని ఆమె వివరించారు. అయితే 'టాక్సిక్' తనకు చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్ అని నయనతార తెలిపారు. యష్ తనకు ఫోన్ చేయడం ఈ కార్యక్రమానికి రావడానికి ప్రధాన కారణమని చెప్పారు.

# బన్నీకి డైహార్డ్ ఫ్యాన్

## మనసులో మాట చెప్పిన మమిత బైజు!



సెలబ్రిటీలు అంటే అభిమానం కేవలం సినీ ప్రేక్షకులకు మాత్రమే కాదు.. సెలబ్రిటీలకు కూడా.. ఇండస్ట్రీలో తమ అభిమాన నటీనటులు ఉంటారు. ముఖ్యంగా ఆయా సందర్భాలు వచ్చినప్పుడు తమకు ఇష్టమైన హీరో హీరోయిన్ గురిం చి అభిమానులతో పంచుకుం టూ ఉంటారు. ఈ క్రమంలోనే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ స్టేటస్ ని సొంతం చేసుకున్న ప్రముఖ హీరోయిన్ మమిత బైజు కూడా తాజాగా తన ఫేవరెట్ హీరో గురించి చెప్పి అభిమానులను సర్ప్రైజ్ చేసింది. ముఖ్యంగా టాలీవుడ్ హీరోపై మనసు పారేసుకుంటూ మమిత చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ప్రస్తుతం విశ్వనాథ్ అండ్ సన్స్ ప్రమోషన్స్‌లో వరుస ఇంటర్వ్యూలకు హాజరవుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మమిత తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాను అల్లు అర్జున్ కు డైహార్డ్ ఫ్యాన్ అని, ఆయన సినిమాలను రిపీట్ మోడ్‌లో చూస్తూ ఉంటా ను అంటూ అల్లు అర్జున్‌పై తన ఇష్టాన్ని పంచుకుంది. ముఖ్యంగా బన్నీ స్టైల్ అంటే చాలా ఇష్టమని , ఆయనను ఎప్పుడూ ఫాలో అవుతానని కూడా తెలిపింది.